www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 26, ఆగస్టు 2025 పేజీలు: 04



## ఉప్పరగూడెంకు బస్సు వస్తోందని

# గ్రామస్తుల సంబురాలు

- ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఉప్పరగూడెం బస్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–ఆగస్టు 25:

ఉప్పరగూడెంకు బస్ వస్తుందని గ్రామ ప్రజలు సంబరాలు, ఆర్టీసీ సేవలను ప్రజలు ఆదరించి, సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పరగూడెంలో నూతన బస్ సర్వీస్ ను తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు తొర్రూరు, ఉప్పెరగూడెం, పెద్దవంగర మీదుగా జగద్గిరిగుట్ట కు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత ప్రజలకు చేరువ చేస్తానని చెప్పారు. ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజల అవసరాల మిగతా 2లో..



## నానో యూరియాతో

# పంటలకు ప్రయోజనం

➤ వివరాలు 02లో..



## ప్రతీ గ్రామానికి తాగునీరు

# సరఫరా చేయాలి

- మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- తాగునీటి విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి, (ఫోకస్‌న్యూస్/చారకొండ వెంకటేష్)–ఆగస్టు 25:

అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామానికి త్రాగునీరు సరఫరాలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అచ్చంపేట డివిజన్ మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సుదీర్ఘంగా ఎమ్మెల్యే సమక్షంలో సమీక్ష మిగతా 2లో..









# ఉప్పరగూడెంకు బస్ వస్తుందని గ్రామస్తుల సంబరాలు

(మొదటిపేజీ తరువాయి..)

మేరకు ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాగా గ్రామానికి బస్ సర్వీస్ కల్పించడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ.. డిపో నుండి బస్ ఉదయం 8:15 గంటలకు కు బయలుదేరుతుందని, తిరిగి జగద్గిరిగుట్ట నుండి మధ్యాహ్నం 1:15 బయలుదేరి 4:30 వరకు డిపోకు చేరుకుంటుందని వెల్లడించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని, ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, మండల నాయకులు రంగు మురళి, కుందురు మధుసూదన్ రెడ్డి, బానోత్ గోపాల్, ముత్యాల పూర్ణచందర్, వేముల వెంకన్న, దుంపల శ్యాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పలయ్య, దాసరి శ్రీనివాస్, బానోత్ సీతారాం, తోటకూరి శ్రీనివాస్,హొసంకెపల్లి రవీందర్ రెడ్డి, బొమ్మెరబోయిన రాజు, బీసు హరికృష్ణ, ఆవుల మహేష్, చిలుక పాల్గొన్నారు.



# ప్రతి గ్రామానికి త్రాగునీరు సరఫరా చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించే విషయంలో సంబంధిత మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి త్రాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా త్రాగునీరు రాలేదు అని ప్రజలు అనోద్దన్నారు. సంబంధిత అధికారులు మంచినీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలని అధికారులకు సూచించారు. గత వారం రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు ఎక్కడైనా మిషన్ భగీరథ పైపులు అయ్యి కలుషిత %శీ% అయితే తక్షణమే పనులు చేపట్టలన్నరు. ప్రజల సమస్యలు పరిష్కరించడం కొరకే మనమంతా ప్రజాసేవకులుగా ముందుండి వారి సమస్యల కొరకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, డిఈ, ఏఈలు పాల్గొన్నారు.



# నానో యూరియాతో పంటలకు ప్రయోజనం

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–ఆగస్టు 25:** వ్యవసాయ రంగంలో నానో యూరి యా ప్రాముఖ్యత రైతులకు ఎంతో ఉప యోగకరమని జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి విజయ నిర్మల అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాల యంలో యూరి యా పంపిణీని వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. అనంతరం నానో యూరియా వాడకంపై రైతులకు అవ గాహన కల్పించారు. వ్యవసాయ శాఖ సంచా లకులు విజయ్ చంద్రతో కలిసి డీఏవో విజయనిర్మల మాట్లాడుతూ.. సాంప్రదాయ యూరియా వాడ కం వల్ల నేల, వాతావరణ



కాలుష్యం, పోషక ఖర్చులు వంటి సమస్యలు ఎదురవుతు న్నాయని అన్నారు. ఈ సమస్యల ను అధిగ మించేందుకు నానోటెక్నాలజీ ఆధా రంగా అభివృద్ధి చేయబడిన నానో యూరి యాతో విప్లవాత్మక పరిష్కారం లభిస్తుందని అన్నారు. నానో యూరియా 20–50 నానో మీటర్ల పరిమాణంలో ఉన్న నైట్రోజన్ కణాల ద్రవ రూపం. ఇది సాంప్రదాయ యూరియా కంటే 10,000రెట్లు ఎక్కువ ఉపరితల వైశా ల్యం కలిగి తక్కువ మోతాదులో ఎక్కువ నత్ర జని అందిస్తుందని పేర్కొన్నారు. దీనిని పిచి కారి చేస్తే నత్రజనిని తక్కువగా వాడి ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.రామ్ నరసయ్య, ఎస్ఐ శివరామకృష్ణ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆమని, జమున,మానస, దీపిక ,వినయ్ వర్మ, భరత్ చంద్ర. సొసైటీ సీఈఓ. వెలుగు మురళి సొసైటీ సిబ్బంది మండలంలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- హాజరైన ఎమ్మెల్యే

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్/చారకొండ వెంకటేష్)– ఆగస్టు 25:** అచ్చంపేట పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం కౌన్సిలర్ గార్లపాటి శ్రీనివాసులు సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు.



మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలన్నిటిని అధిగమించేందుకు కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. సమస్యలన్నింటిని పరిష్కరించడానికి నా వంతు తప్పకుండా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అచ్చంపేట కౌన్సిలర్లు, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.





# నల్ల చెరువు కట్టపై కాంగ్రెస్ నాయకుల అనాలోచిత చర్యలు మానుకోవాలి

### -జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నేతలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు కట్టపై కాంగ్రెస్ నాయకుల అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలని బిఆర్ఎస్ నేతలు హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో నల్లచెరువు కట్టను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మినీ ట్యాంకు బండుగా తీర్చిదిద్ది విశాలమైన రోడ్డు వేసి మధ్యలో డివైడర్ నిర్మించినట్లు వారు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే మెగా రెడ్డి కట్టకు రెండువైపులా ఆర్చి నిర్మాణం పేరుతో వాహనాల రాకపోకలను నిలువరించే కుట్రలో భాగంగా భూమి పూజ చేశారని వెంటనే పనులు నిలిపివేసి విశాలమైన రోడ్డును యధావిధిగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని



సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఫిర్యాదు చేశారు. వనపర్తి పట్టణంలో భారీ ట్రాఫిక్ రీత్యా గోపాల్పేట ఖిల్లా గణపురం వెళ్లే రోడ్డుకు బైపాస్ లో వెళ్లడానికి రోడ్డును డిజైన్ చేసి వాహనాల రాకపోకలకు కృషిచేసినట్లు వారు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మినీ ట్యాంక్ బండ్ పై అడ్డంగా గేట్లు ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి మరమ్మతుకు భూమి పూజ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ నాయకులు నాగన్న యాదవ్ కంచే రవి తిరుమల హేమంత్ భాగ్యరాజ్ జోహేబ్ హుసేన్ చిట్యాల రాము జానపేట శ్రీను తోట శ్రీను లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

**నేటి ఫోకస్ న్యూస్ కృష్ణ కౌడిపల్లి ఆగస్టు 25**

కౌడిపల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలానికి చెందిన గుండ నరేష్ (30) నరేష్ చిన్నతనంలో తండ్రిని కోల్పోవడంతో కుటుంబ భారాన్ని మోస్తున్న నరేష్ ను అజాగ్రత్తగా నడిపిస్తున్న (%ఝూ08ఖదీ%6770) కారు అతివేగంగా బైక్ ను బలంగా ఢీకొనడంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందదు, నరేష్ తల్లి గంగమ్మ నరేష్ కు ఈ మధ్యకాలంలో అదే గ్రామానికి చెందిన ప్రవల్లిక తో వివాహం జరిగింది తన స్వగృహానికి జీడిమెట్ల (%న్ణ%) నుండి ద్విచక్ర వాహనం (%ఝూ35ణ%8314) పై ఇంటికి వెళ్తున్న సమయంలో కౌడిపల్లి లోని జాతీయ రహదారి 765%ు% రహదారిపై వెళ్తుండగా జరిగిన ప్రమాదం ఈ సమాచారం తెలుసుకున్న పోలీస్ బృందం ఘటన స్థలానికి చేరుకొని నరేష్ మరణ వార్తను కుటుంబ సభ్యులకు తెలియపరుస్తూ అతని మృతదేహాన్ని 108 వాహనం ద్వారా పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యుల సమాచారం మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ ఐ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు

## తెలంగాణ గొప్పతనాన్ని తన రచనల ద్వారా చాటి చెప్పిన గొప్ప కవి సురవరం ప్రతాపరెడ్డి

### -ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



తెలంగాణ గొప్పతనాన్ని తన రచనలతో చాటి చెప్పి గోల్కొండ పత్రిక సంపాదకుడిగా, కవిగా, రచయితగా, వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యునిగా సేవలందించిన గొప్ప కవి సురవరం ప్రతాపరెడ్డి అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సోమవారం దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలువురిని ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే ప్రతాపరెడ్డి పేరిట ఆవిష్కరించిన పుస్తకాన్ని పాలమూరు ప్రముఖ వైద్యులు, ప్రజాసేవకుడు, స్వర్గీయ తన సోదరుడు డాక్టర్ జిల్లెల మాధవరెడ్డికి అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా వేదికపై సురవరం ప్రతాపరెడ్డి, డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పుస్తక రచయిత ఆచార్య గంటా జలంధర్ రెడ్డిని ఆయన శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. మాధవ రెడ్డి కూతురు శిల్పను కూడా ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య బీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభుత్వ లీడర్ డి. కిరణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు యువ న్యాయవాది బాబా, సీనియర్ నాయకులు పెండెం మన్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడికి బీటీ డబల్ రోడ్డు పనులు ఏమయ్యాయి?



### -ముఖ్యమంత్రి పర్యటనలో 40 కోట్లు మంజూరైనట్లు శిలాఫలకాలు

### -ఏడాది గడిచినా ఉలుకు పలుకు లేదంటూ బిజెపి నాయకుల విమర్శ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండల కేంద్రం నుంచి వనపర్తి జిల్లా కేంద్రానికి బీటీ డబల్ రోడ్డు పనులు ఏమయ్యాయని బిజెపి నాయకులు ప్రశ్నించారు. 1000 కోట్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సమయంలో పెద్దమందడికి 40 కోట్లతో చేపట్టేందుకు శంకుస్థాపన చేసి ఏడాది గడుస్తున్నా నేటికీ ఉలుకు పలుకు లేదని వారు విమర్శించారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షులు ముప్పూరి చెన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని బస్టాండు నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ తహసిల్దార్ కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి సొంత మండలం అయిన పెద్దమందడికి బీటి డబల్ రోడ్డు పనులు చేయించుకోలేని అసమర్థుడిగా మిగిలిపోయారని విమర్శించారు. మండల



ఇన్చార్జి శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుకు సాధ్యం కానీ హామీలతో గద్దెనిక్కి నేడు పాలనలో అన్ని రంగాలలో వైఫల్యం చెందారని విమర్శించారు. శంకర సముద్రం రిజర్వాయర్ నుండి మోటార్ల ద్వారా నీళ్లు రావడంలేదని మోటార్లు రిపేరు చేసి వెల్టూరు చెరువు నింపాలని కోరారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి గతంలో గుత్తేదారుగా పనిచేసిన బుద్ధారం నుండి పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ పనులు లైనింగ్ సమస్య నిర్వహణ నిర్లక్ష్యం వల్ల ఎక్కడికక్కడ కెనాల్ తెగిపోతుందని వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు శివారెడ్డి కావలి తిరుపతయ్య మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా పాల్గొన్నారు.

# ఖిల్లా ఘనపురంలో నేడు సమీకృత కూరగాయల మార్కెట్ ప్రారంభం

### -హాజరై ప్రారంభించనున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను నేడు ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉదయం 11:30 గంటలకు ప్రారంభించే సమీకృత మార్కెట్ కార్యక్రమానికి డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. అలాగే పెద్దమందడి, ఖిల్లా గణపురం మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# పర్యావరణాన్ని కాపాడి మట్టి వినాయకుడిని పూజిద్దాం

**- ఉమామహేశ్వర దేవస్థాన పాలకమండలి సభ్యురాలు శంభు శోభ**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 25:

వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడుతూ మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని ఉమామహేశ్వరరావు దేవస్థాన పాలకమండలి సభ్యురాలు శంభు శోభ అన్నారు. సోమవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో తిరుగుతూ ఈ వినాయక చవితి పండగ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతినిత్యం ప్లాస్టిక్ కాలుష్యం వలన పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన ఫ్యాక్టరీలతో పాటు గాలి కాలుష్యం పూర్తిగా కల్మషంగా మారుతుందని ప్లాస్టిక్ తో పాటు కెమికల్ తో కూడుకున్న వినాయకులను వాడకూడదని ఈ సందర్భంగా తెలిపారు. మట్టి విగ్రహాలతో తయారుచేసిన వినాయకులను మాత్రమే పూజించాలని ఆమె అన్నారు. కెమికల్ తో కూడుకున్న వినాయకులను నవరాత్రుల తర్వాత నీటిలో వేయడం వల్ల నీరు కలుషితం అవుతుందని తెలిపారు. కాలుష్యం వలన రకరకాల వ్యాధులు వస్తున్నాయని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పెట్టి సాధ్యమైనంత వరకు పూజించుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్కను నాటితే భవిష్యత్తులో భారీ వృక్షాలుగా మారి మంచి ప్రకృతిని, కాలుష్యాన్ని పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అనిత, జూలూరి పద్మ, శంభు సుమతి, సంగీత, అనిత, పార్వతమ్మ లు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కోట కిషోర్**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 25:



అచ్చంపేట పట్టణంలో ఉన్న శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాల్లో సోమవారం జరిగిన పద్మశాలి సమావేశంతో పాటు పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కోట కిషోర్, ప్రధాన కార్యదర్శిగా పులిజాల రమేష్, కోశాధికారిగా దాసు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా పులిజాల యాదగిరి, మ్యాకల సత్యనారాయణ, కార్యదర్శులుగా గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్, కమిటీ సభ్యులుగా రంగరాజు, గుర్రం పర్వతాలు, కూకుడాల శ్రీనివాసులు, మాకం సైదులు, సాక వెంకట్, క్యామ శేఖర్, దాసు సాయిబాబు, మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కోట కిషోర్ మాట్లాడుతూ.... మా మీద ఉంచిన నమ్మకాన్ని తూచా తప్పకుండా కమిటీ సభ్యులందరూ కలిసి అభివృద్ధి కోసం పాటుపడుతూ ముందుకు వెళ్తామని తెలిపారు. కమిటీ సభ్యులు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామనన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు కోట దశరథం, పులిజాల శ్రీనివాసులు, వనం పర్వతాల, గుజ్జారి నరసింహ, పులిజాల వెంకటేశ్వర్లు, చిలువేరు ధనరాజ్ లతో పాటు మహిళా సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల, వనం గీత, గుర్రం హేమావతి లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వెల్టూర్ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ రిజర్వేషన్ కీ కేటాయించాలి

**- కాంగ్రెస్ యువనేత గుద్దటి బాలరాజు**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 25:

ఉప్పునుంతల మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయితీ అయిన వెల్టూర్ గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుద్దటి బాలరాజు సోమవారం ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు. గ్రామ పంచాయితీ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటికీ నుండి నేటి వరకు సర్పంచ్ స్థానం ఎస్సీ రిజర్వేషన్ కీ రాలేదని ఆయన గుర్తు చేశారు..

గ్రామంలో సామాజిక వర్గపరంగా చూసిన దళితుల ఓట్ల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడం దురదృష్ట కరమన్నారు. మండలంలో చుట్టుపక్కల అన్ని గ్రామాలకు ఎస్సీ రిజర్వేషన్ వచ్చినప్పటికీ వెల్టూర్ గ్రామానికి రాకపోవడం బాధ కలిగిస్తుంది అన్నారు.

అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా వెల్టూర్ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ రిజర్వేషన్ కీ కేటాయించాలని వారు గుర్తు చేశారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి




## డిఎస్పి కృష్ణ కిషోర్ తెలిపారు

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 25

ఈనెల 27 నుంచి వినాయక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో ని పోలీస్ స్టేషన్లో వినాయక చవితి నిర్వాహకుల తో సమావేశం నిర్వహించారు. సిఐ గణేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తో కలిసి డిఎస్పీ మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపడుతామని తెలిపారు. రోడ్డుపై ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల వద్ద నిమజ్జన పాయింట్లు ఏర్పాట్లు చేయాలని, బండ్ను పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, విగ్రహాలను ఏర్పాటుచేసే చోట సరిపడా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. నిమజ్జన పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని , మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని పోలీసుశాఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, అదనపు ఎస్ఐలు శివరామకృష్ణ, అంజమ్మ, ఎంపీ ఓ పూర్ణచందర్ రెడ్డి, డిటి నరసయ్య, మున్సిపల్ మేనేజర్ కట్టా స్వామి, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నేటి ఫోకస్ న్యూస్ కొడిపల్లి కృష్ణ ఆగస్టు 25

కొడిపల్లి మండల కేంద్రంలోని. మహమ్మద్ నగర్ గ్రామంలో సోమవారం రైతులు పండిస్తున్న పంటలను పరిశీలన చేస్తూ వాడుతున్న రసాయనిక ఎరువులను. వాడవలసిన ప్రత్యామ్నాయ ఎరువులను గురించి రైతులకు వివరిస్తూ మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన బురిగారి కృష్ణ వరి పంటను పరిశీలన చేస్తూ నానో యూరియా గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. నానో యూరియా వల్ల ప్రయోజనాలు.

1. నైట్రోజన్ వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.
2. పంటల వృద్ధి, అధిక దిగుబడి, నాణ్యత మెరుగవుతుంది.
3. సంప్రదాయ యూరియాపై ఆధారాన్ని తగ్గించి ఖర్చు తగ్గుతుంది.
4. మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుతుంది.
5. హరిత గృహ వాయువుల ఉద్గారాలు తగ్గడంలో సహాయపడుతుంది.

వినియోగ విధానం :

1. ప్రతి పంట సీజన్లో రెండు సార్లు వాడాలి.
2. మోతాదు: 1 లీటర్ నీటికి 2%-%4 మిల్లీ లీటర్లు.
3. స్ప్రే చేసేందుకు అనువైన దశలు: విత్తిన 25%-%30 రోజులు తర్వాత మరియు పుష్పించే దశ.

అనుకూల పంటలు: వరి, గోధుమ, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, పప్పులు, నూనెగింజల పంటలు.

# టిఎల్ఎం మేళాతో గుణాత్మక విద్య సాధ్యం

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 25



టీఎల్ఎం మేళాతో గుణాత్మక విద్య సాధ్యమని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టీ ఎల్ ఎం( టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్) మేళా నిర్వహించారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు సులువుగా బోధించేందుకు ఉపాధ్యాయులు కృత్యాలను రూపొందించారు. 103 ఎగ్జిబిట్లు మేళాలో ప్రదర్శించారు. 10 ఉత్తమ బోధనోపకరణాలను జిల్లా స్థాయి టి ఎల్ ఎం మేళాకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.... బోధనోపకరణాలతో విద్యార్థులకు బోధిస్తే మర్చిపోయే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడంలో భాగంగా టీ ఎల్ ఎం మేళాను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీ నారాయణ, గెజిటెడ్ హెచ్ఎంలు తుమ్మ వెంకటేశ్వర్లు, తండా ప్రభాకర్, రిసోర్స్ పర్సన్ లు దర్గా హుస్సేన్, బాలు నాయక్, యాకయ్య, ముత్తిలింగం, అశోక్ కుమార్, సంధ్య, కృష్ణ, రవీందర్, శ్రీకాంత్, ప్రవీణ్, రంజాన్ పాల్గొన్నారు.